## మద్రసాల ప్రాధాన్యతపై ముస్లిం సమాజానికి చెందిన పెద్దల పలుకులు

మౌలానా అబుల్ హసన్ అలీ నద్వీ (ర) మద్రసాలు సుసంపన్నమైన ఇస్లామీయ వారసత్వాన్ని కాపాడతాయని, ఇస్లామీయ జ్ఞానాన్ని కొనసాగించడంలో ముస్లింలకు నైతిక మరియు ధార్మిక మార్గదర్శనం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రార్థన, ఉపవాసం, దానధర్మాలు మరియు నైతిక ప్రవర్తన వంటి ఇస్లామీయ జీవితం యొక్క వివిధ అంశాలపై మార్గదర్శనం అందిస్తాయని, నీతివంతమైన మరియు పవిత్రమైన భావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తాయని నొక్కి చెప్పారు. (తక్బీరె ముసల్ సల్-230).

మౌలిక ధార్మిక విద్యాభ్యాసం కొరకు మద్రసాల స్థాపన ఎంతో అవసరం
ఇస్లామీయ బోధనల పరిరక్షణ కొరకు ఇస్లామీయ పాఠశాలల (మద్రసాలు మరియు మకాతిబ్‌లు) కు మించిన ప్రభావవంతమైన ఉపయుక్త ఆచరణ మరొకటి లేదు
ప్రతి వ్యక్తీ తన తన పిల్లల ధార్మిక విద్య కొరకు సైతం స్వయంగా ఏర్పాటు కావించవలసి ఉంటుంది

ఏలూరు మరియు పరిసర ప్రాంతాలలో ఇస్లామీయ జ్ఞానాన్ని ప్రజలలో వ్యాపింపజేసే అత్యుత్తమ లక్ష్యంతో ఇస్లాం కొరకు సేవలందజేసే సదుద్దేశ్యాన్ని కలిగియున్న ముస్లింలు ఇస్లామీయ పాఠశాలలను (మద్రసాలను) పలు ప్రాంతాలలో లేదా మసీదులలో లేదా విద్యాసంస్థలలో నెలకొల్పేందుకై కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది.
ఏదయినా గ్రామంలో లేదా ప్రాంతంలో ఏదయినా ఒక్క మక్తబ్ (ఇస్లామీయ పాఠశాల) కు సంబంధించిన ఖర్చును భరించేందుకు ఏ మహాశయులయినా సిద్ధంగా ఉన్న పక్షంలో మేము వారికి అటువంటి ప్రాంతాల వివరాల విషయంలో మార్గనిర్దేశనం కావిస్తూ సహకరించగలము.
స్కూళ్ళలో, కాలేజీలలో, మసీదులలో లేదా మద్రసాలలో ఇస్లామీయ జ్ఞానాన్ని బోధించేందుకై ఇస్లామీయ ఉపాధ్యాయుల అవసరం ఎవరికయినా ఉన్న పక్షంలో మేము ఇస్లామీయ ఉపాధ్యాయుల ఏర్పాటు చేయగలమని తెలియజేస్తున్నాము. పవిత్ర రమజాన్ మాసంలో తరావీహ్ నమాజ్ చదివించే హాఫిజ్‌ల అవసరం ఏ మసీదులకయినా ఉన్నట్లయితే హాఫిజ్‌ల ఏర్పాటు కూడా మేము చేయగలము.

### మద్ రస ఇస్లాహుల్ బనాత్

ఏలూరు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త !
మద్ రస ఇస్లాహుల్ బనాత్ లో ఉదయం పూట మహిళలకు, బాలికలకు ఇస్లామీయ ధార్మిక విద్య అందజేయబడుతోంది.
వుజూ, గుసుల్, నమాజ్, రోజహ్, కలిమాలు, దుఆలు, హదీసులు, ఖుర్ ఆన్ నాజిరహ్ (పఠనం), దీనియాత్ ఇంకా ఇతర ఆవశ్యక ధార్మిక విషయాలు బోధించబడతాయి. మహిళలు, బాలికలు మద్ రసకు వచ్చి విద్యను అభ్యసించి వెళ్ళవలసి ఉంటుంది. కనుక ఏలూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ మహత్తర అవకాశాన్ని వినియోగించుకోగలరు.

మద్ రస చిరునామా :
లయన్స్ క్లబ్ ఎదురుగా,శాతవాహన నగర్, గౌరవరం శనివారంపేట,
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534003. ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08812224786, 9948597442

---

జారీ చేయువారు:

**హాఫిజ్ ముహమ్మద్ నూరుల్ హఖ్,**

**ఇమామ్ ఒ ఖతీబ్, మదీనహ్ మస్జిద్, పడమరవీధి,**

**ఏలూరు, జిల్లా. ఆంధ్రప్రదేశ్**

ఫోన్ : 9948597442